# ఆర్టీసీతో ఈబి ఈబిక్స్క్యాష్ ఒప్పందం

**విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట)** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)కి చెందిన బస్ టికెటింగ్, చార్జీల వసూలు సేవలు ఆటోమేట్, డిజిటలైజ్ చేయనున్నట్లు ఈబిక్స్క్యాష్ ఛైర్మన్ రాబిన్ రైనా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 14,950 బస్సుల కోసం ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్ సిస్టం రూపకల్పన, డెవలప్, మెయింటెన్ చేయనున్నామని పేర్కొన్నారు. ఈబిక్స్క్యాష్ ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్ సిస్టం ఎలక్ట్రానిక్ టికెటింగ్ మెషీన్లు, సాఫ్ట్‌వేర్ టికెటింగ్, కలెక్షన్ సహా అన్ని అంశాలు ఆటోమేట్ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఏదైనా ఆదాయానికి గండిపడితే దాన్ని చక్కదిద్దడం, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు, రియల్ టైమ్‌లో బస్సు ప్రయాణించే మార్గంలో ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీలు ట్రాక్ చేయడం, ఆడిట్ నిర్వహణ, క్రమబద్ధమైన ఎంఐఎస్, రియల్ టైమ్ డేటా వంటివన్నీ ఇది సమకూర్చుతుందని వివరించారు.